నేటినిజం
గురువారం 23-7-2009

# ఆర్జించుకుపోతున్న అర్చకత్వం...!!

దేవాలయానికి మించిన ప్రశాంతమైన ప్రదేశం ఏదీ కాదని అందరికీ తెలుసు.. దేవునికి, దేవుని పూజించే అర్చకులకు ఒక అవినాభావసంబంధం వుందనేది ఎవరూ కాదనలేరు.. ఎందుకంటే ఉదయం నుండి రాత్రి వరకు పూజలు చేయించడమే ప్రధమ కర్తవ్యంగా భావించే వ్యక్తి కనుక..భక్తి, నిష్ట, నియమం, నిస్వార్థం, క్రమశిక్షణ, బాధ్యతలను బట్టి అర్చకుని వైశిష్ట్యం గుర్తించబడుతుంది. అతని నిత్యపూజలన్నీ తనకోసం కాదు లోక కళ్యాణం కోసమే. విగ్రహంలో దైవత్వాన్ని, ఆలయానికి పవిత్రతను చేకూర్చిన అర్చకులు పూజలకు ప్రతిఫలం ఆశించకుండా చేసే పూజల్లో పూర్తిగా వ్యక్తిత్వం వుండితీరాలి.అర్చకులకు ధనార్జనే ప్రధమాశయంగా ఉన్నట్లయితే అతను చేసే పూజలకు ఫలితం వుండదు...అతను ప్రతిరోజూ తాకి శుభ్రంచేసే ఆ విగ్రహాలలో పవిత్రత రాదు. అయితే అర్చకులకు సుశిక్షితులుగా తీర్చిదిద్దడంలో మన రాష్ట్రం ప్రాచీనకాలంనుండి గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది. ప్రతి ఆలయానికి అనుబంధంగా ఒక పాఠశాల వుండేది. వీటిలో పిల్లలకు బాల్యంనుండి చక్కని క్రమశిక్షణ అలవాటుచేసి భవిష్యత్తులో సంపూర్ణమైన అర్చకునిగా తీర్చిదిద్దేవారు. వంశపారంపర్యంగా ఇలా నిరాటంగాసాగేది. కొద్దిమంది మతాధిపతులు కూడా ఇలా ఆగమ పాఠశాలలు నిర్వహించేవారు. 1980 సంవత్సరం వరకు మనరాష్ట్రం కూడా చాలామంది అర్చకులకు అత్యున్నతమైన శిక్షణ ఇచ్చిన మాట నిజమే.. అప్పటికే చల్లా కొండయ్య కమీషన్ తన చట్టాలద్వారా అనాదిగా వస్తున్న వంశపారంపర్యంగా వస్తున్న అర్చకత్వంలో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. 30/87 చట్టం ప్రకారం ఎవరికీ ఉపయోగించని చట్టం కేవలం తిరుమల తిరుపతి దేవస్థానాల పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకుని మాత్రమే రూపొందించబడింది. ఆలయ అర్చకులు అత్యధిక సంపాదన చేస్తున్నారని ఈ చట్టం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కానీ, ఆలయ సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడంలో విఫలమయ్యింది.

అప్పట్లో స్వర్గీయ యన్‌టిరామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు1995 సంవత్సరంలో మిరాసీ వ్యవస్థ, స్వామివారికి సేవ ఈ రెంటిలో ఏదికావాలో తేల్చుకోండి అన్నప్పుడు తిరుమల ఆలయాల అర్చకులు అంతా కోరినట్లు మిరాసీ హక్కులకే ప్రధమావకాశం ఇచ్చినా ఇంకా లోపాలు జరుగుతూనే వున్నాయి. ఈలోపాలు తమకు తామే సరిదిద్దుకోవాలనే కోరుకుంటోంది. అందువల్ల తిరుమల తిరుపతి దేవస్థానంలోని అర్చకులు తమ తమ విభేదాలను పక్కకు పెట్టి పరస్పరం ఆమోదయోగ్యమైన చర్చలు జరుపుకోవడం శ్రేయస్కరం. స్వామి సన్నిధిలోని సేవకంటే సంపద ముఖ్యం కాదని అర్చకులు గ్రహించాలి. వారిలో అంతర్గతపోరు, ఆధిపత్యం ఏర్పడి దేవాదాయ చట్టం సవరించుకునేందుకు తిరుమల అర్చకులు డిల్లీలో ప్రయత్నిస్తున్నారని వినికిడి. వేలకు వేల పేద అర్చకుల త్యాగఫలమే ఈనాటి నూతన చట్టం. అందుకే మరిక ఏదీ ఆలోచించకుండా.. తమ వైఖరిని మార్చుకుని స్వామిసేవలో తరించాలని సూచిస్తున్నామంటూ ధర్మపరిరక్షణ ఉద్యమం అర్చకులందరికి ఈ మధ్యే సూచించడం మొదలుపెట్టింది.

ఏది ఏమయినా ప్రకటనలద్వారా రోడ్డుకెక్కే సంస్కృతికి వీరు అవకాశం కల్పిస్తే ఆలయ సంస్కృతి సంప్రదాయాలు విలువలు పడిపోతుందనే విషయాన్ని గ్రహిస్తే బావుంటుందేమో...!! అర్చకుడు దేవునికి, భక్తునికి వారధిలాంటివాడు. నీటికి వారధి కట్టుదిట్టంగా లేకుంటేనే ప్రళయం వస్తుంది... భగవంతుని అనుగ్రహానికి విచ్చేసి పూజలు జరిపించుకునే భక్తునికి సంధానకర్తగా వున్న అర్చకునిలో దైవత్వంలోపిసేంత... ఆలోచించాల్సిన విషయం...!!

# కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి

## ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

విశాఖపట్నం, జులై 22 (ఎపిఇఎంఎస్): రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులర్ చేయ్యాలని ఎంప్లాయిస్ యునియన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిజినల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్.ఎం. కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ జోనల్ కార్యదర్శి పలిశెట్టి దామోదర్‌రావు మాట్లాడుతు సంస్థ కాంట్రాక్ట్ వ్యవస్థ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్.ఎం.యు) హయంలో ఇచ్చిదని చెప్పారు. ఇప్పటి వరకు సంస్థ సుమారు 16వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని, రెగ్యులర్ కార్మికులతో సమానంగా పని చేసున్నప్పటికి వారికి సమాన వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ సంయుక్త కార్యదర్శి ఎ.ఎన్.రావు మాట్లాడుతూ సంస్థలో జెట్ సోర్సింగ్ పెరిగి, కార్మికులపై పని భారం పెరుగుతుందన్నారు. ప్రైవేట్ కాంట్రాక్ట్ హవా పెరిగిపోవడంతో సంస్థకు నష్టం వస్తుందని అయిన పేర్కొన్నారు. కార్మికులకు పని భారం తగ్గించాలని, కండక్టర్లుకు టిమ్స్ మిషన్ల సప్లయ్ చేయ్యాలనీ యాజమన్యానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో సర్వీసులో ఉండగా చనిపోయిన కార్మికకుని కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇచ్చే విధానాన్ని అమలు చేయడంతో పాటు, తేదీ 01-04-2009 నుండి రావలసిన నూతన వేతన సవరణ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.వి.స్వామి, యూనియన్ నాయకులు ఎన్.ఎన్.డి.ప్రసాద్, ఎ.ఎల్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలాంకు అవమానంపై రాజ్యసభలో దుమారం

న్యూఢిల్లీ, జులై 22 (ఎపిఇఎంఎస్): మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్‌ను జరిగిన అవమానంపై రాజ్యసభ అట్టుడికింది. ఈ సంఘటనపై స్వపక్ష, విపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఒక మాజీ రాష్ట్రపతికి ఇంతటి అవమానం జరగటంపై ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన విమానయానశాఖ మంత్రి ప్రఫుల్ పటేల్ విచారణ ఆదేశించామని చెప్పారు. సదరు విమానయాన సంస్థకు షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు. దీనికి సంబంధించి ప్రాధమిక నివేదిక సమర్పించాల్సిందిగా సూచించామన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ఎందుకిలా చేశారో తెలియజేయాలని ఆదేశించామన్నారు. ఈ సంఘటనపై సభ్యులతో పాటు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కె.రెహ్మాన్ ఖాన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతరత్నకు ఇలాంటి అవమానం జరగటం సిగ్గుచేటన్నారు.

# మంచినీటి కాలుష్యం యధాతథం: లోక్‌సత్తా

హైదరాబాద్, జులై 22 (నేటి నిజం ప్రతినిధి): గ్రామాలలో రివర్స్ అస్మోసిస్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బాటిళ్లలో మంచినీరు సరఫరా చేస్తామని ప్రభుత్వం చెబుతున్న తీరు ఉట్టికెక్కలేనమ్మ ఆకాశానికి నిచ్చెనవేస్తానన్న సామెతను గుర్తు చేస్తోందని లోక్‌సత్తా పార్టీ పేర్కొంది. సాక్షాత్తూ రాష్ట్ర రాజధానిలో అనేక ప్రాంతాలలో మంచి నీటిలో బ్యాక్టీరియా కాలుష్యం యధావిధిగా కొనసాగుతోందని హైదరాబాద్ మహానగరంలోని 99 ప్రాంతాలలో నిర్వహించిన శాంపిల్ సర్వేలో తేలిందని పార్టీ అధికార ప్రతినిధి కటారి శ్రీనివాసరావు, సర్వేను సమన్వయం చేసిన పార్టీ వలంటీర్ కె.శివరామకృష్ణ అన్నారు. 99 శాంపిళ్లలో కేవలం 3 శాంపిళ్లలో మాత్రమే రెసిడ్యూవల్ క్లోరిన్ (ఆర్.సి.) స్థాయిలు సక్రమంగా ఉన్నాయని, మిగిలినవన్నీ బ్యాక్టీరియా కాలుష్యమున్న నీరేనని పేర్కొన్నారు. భోలక్‌పూర్ లో కలుషిత నీరు తాగి కొందరు అమాయక ప్రజలు మరణించిన తర్వాత కూడా ప్రభుత్వం మేలుకోలేదని తమ సర్వే స్పష్టం చేస్తోందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం వాటర్ జపం చేస్తోంది తప్ప, రక్షిత మంచినీరు అందించాలనే బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేయాలన్న సంకల్పం ఏకోశానా లేదని పేర్కొన్నారు. ప్రతిరోజూ 300, 400 శాంపిళ్లను సేకరించి మంచి నీరు కాలుష్యంపై పర్యవేక్షించేందుకు దాదాపు 20 మంది సిబ్బంది హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సువరేజి బోర్డులో ఉన్నాని, అయినా మున్సిపల్ నీటి సరఫరాలో కనీస నాణ్యతా ప్రమాణాల్ని పాటించలేకపోతున్నారని లోక్‌సత్తా నేతలు ధ్వజమెత్తారు. 'రక్షిత మంచినీరు ఇవ్వలేని ప్రభుత్వానికి పరిపాలించే అర్హత లేదు' అని వారు స్పష్టం చేశారు.

# సోనియాను అంతమొందిస్తాం: నక్సల్స్ హెచ్చరిక

రాంచీ, జులై 22 (ఎపిఇఎంఎస్): యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీని అంతమొందిస్తామని నక్సల్స్ హెచ్చరికలు జారీ చేశారు. జార్ఖండ్‌లో తక్షణం నక్సల్స్‌పై దాడులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమె భర్త రాజీవ్‌గాంధీకి పట్టిన గతే సోనియాకు పడుతుందని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే నక్సలైట్లపై కేంద్రం ఇటీవల నిషేదం విధించింది. వీరి అణచివేతకు గట్టి చర్యలు చేపట్టింది. రాష్ట్రాలు కూడా నక్సల్స్ అణిచివేతలో కఠిన వైఖరి అవలంభించాలని ఆదేశించారు. బెంగాల్‌లోని లాల్‌ఘడ్, చత్తీస్‌ఘడ్, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రభావాన్ని, వారి బలాన్ని అంచనా వేయడంలో విఫలమయ్యామని ఇటీవల రాజ్యసభలో చిదంబరం ప్రకటన చేశారు. వారి వ్యూహాలను పసిగట్ట లేకపోయామని అందుకే దెబ్బతిన్నామని ఇటీవల సంఘటనలను దృష్టిలో పెట్టుకొని చెప్పారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో నక్సల్స్ అణచివేత చర్యలు ముమ్మరమయ్యాయి. జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రభావాన్ని, వారి బలాన్ని అంచనా వేయడంలో విఫలమయ్యామని ఇటీవల రాజ్యసభలో చిదంబరం ప్రకటన చేశారు. వారి వ్యూహాలను పసిగట్ట లేకపోయామని అందుకే దెబ్బతిన్నామని ఇటీవల సంఘటనలను దృష్టిలో పెట్టుకొని చెప్పారు.

# ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించండి: సిఎం

హైదరాబాద్, జులై 22(నేటి నిజం ప్రతినిధి): నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హోంశాఖ, ట్రాన్స్‌పోర్ట్, మున్సిపల్‌శాఖలు సంయుక్తంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రద్దీ సమయాల్లో ఉన్నతాధికారులు ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాల్లో పాల్గొనాలని సిఎం అధికారులకు సూచించారు. విదేశాల్లోని ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణ పాటించే చర్యలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకుగాను ముగురు సభ్యులతో కూడిన కమిటిని వేయనున్నట్లు సిఎం తెలిపారు.

# బాక్సైట్ తవ్వకాలు తగదు : సిపిఎం

హైదరాబాద్, జులై 22 (ఎపిఇఎంఎస్): దేశ ప్రయోజనాలను కాలరాసి, ప్రైవేట్ కంపెనీల ప్రయోజనం కోసం ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలను ప్రోత్సహిస్తోందని సిపిఎం ఆరోపించింది. వీటి తవ్వకాల వలన పర్యావరణానికి ఎలాంటి హాని జరగదన్న ఎన్ఎండిసి చైర్మన్ రాజగోపాల్ వ్యాఖ్యలపై సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మండపడ్డారు. ఉద్దేశ్యపూర్వకంగానే రాజగోపాల్‌తో ప్రభుత్వం ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తోందని నర్సింగరావు ఆరోపించారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

**రోడ్లు & భవనముల శాఖ, నిజామాబాద్ డివిజన్**

**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్**

ఎన్ఐటి నెం.3/2009-10/463 తేది: 08-07-2009

1 పనిపేరు: 1. నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ టౌన్ కోర్ట్ బిల్డింగ్ వద్ద 2009-10 సం.లో ప్రహారీగోడ నిర్మాణం. 2. 2009-10 సం॥గానుమానాల మీదుగా రుద్రాంగి వద్ద మెండోరా మీదుగా కి.మి. 0/0 నుండి 29/7 వరకు ఓ.ఆర్. 3. 2009-10 సం॥లగాను భీంగల్-తూంపల్లి రోడ్ కి.మి. 12/0 నుండి 27/0 వరకు ఓఆర్. 4. 2009-10 గం॥గాను సిరికొండ-వేములవాడ రోడ్ కి.మి. 0/0 నుండి 20/5 వరకు ఓ.ఆర్. 5. 2009-10 సం॥గాను కామారెడ్డి-తూంపల్లి రోడ్ కి.మి. 15/0 నుండి 27/8 వరకు ఓ.ఆర్. ॥) అంచనా సుమారు విలువ: 1. రూ. 4,25,000/- 2. రూ.3,26,000/- 3. రూ. 1,66,000/- 4. రూ. 2,10,000/- 5. రూ. 1,38,000/-. బిడ్ దాఖలు ముగియు తేది: 27.7.09 3.00 గం॥లకు సంబంధిత పర్యవేక్షక ఇంజినీరు పేరు & అడ్రస్: శ్రీ పి. రాములు, బి.ఇ., కార్యనిర్వాహక ఇంజినీరు (ఆర్ & బి) డివిజన్, నిజామాబాద్. ఫోన్: 08462-220853. ఇతర వివరాలకు 'e' procurement market place లోని @ www.eprocurement.gov.in ని చూడవచ్చు.

సం॥ కార్యనిర్వాహక ఇంజినీరు (ఆర్ & బి) డివిజన్., నిజామాబాద్

Ro. No. 1181/CL Date 16/7/2009

సూర్యగ్రహణం సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వరుని దేవస్థానం తలుపులు మూసివేసిన దృశ్యం.

# చెట్లను నరికితే చర్యలు: మంత్రి

నిజామాబాద్, జులై 22 (ఎపిఇ ఎంఎస్): అడవిలో చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, విద్యా శాఖమంత్రి పి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నిక్కచ్చి గా వ్యవహరించి చట్టాన్ని ఉపయో గించాలన్నారు. మండలంలోని జాన్కంపేట డీటీసీ ఆవరణలో అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన 60వ వనమహోత్సవంలో మంత్రి సుదర్శన్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించి ప్రాణవా యువును అందించే చెట్లను నరికే సంస్కృతిని అడ్డుకోవాలన్నారు. జిల్లాలో విస్తృతంగా మొక్కలను నాటాలని, చెట్లను కాపాడాలని ఆయన సూచించారు. ప్రస్తుతం గుట్ట ప్రాంతాల్లో కబ్జా చేసిన గిరిజనులకు రెండెకరాల చొప్పున భూమిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండు ఎకరాలు కేటాయించడమే ఎక్కువని, ఇదే అదునుగా భావించి మరింత భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా రచయితల సంఘం

వచన కవితా రచనలో వర్క్‌షాప్ నిర్వహించి సుప్రసిద్ధ కవులచే సూచనలు చేయించటం ద్వారా యువ రచయితల కవిత్వాన్ని పరిపుష్టం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది.

2009, సెప్టెంబర్ 12వ తేదీన జరుగనున్న ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనుటకు వచన కవితా రచనలో ప్రవేశం వుండి, కనీసం ఐదారు కవితలు ప్రచురించబడిన వారు అర్హులు.

నామ మాత్రపు ప్రతినిధి రుసుము 50 రూ॥లు చెల్లించాల్సి వుంటుంది. పాల్గొన్న ప్రతినిధులకు ప్రశంసాపత్రం బహూకరిస్తాం. వర్క్‌షాప్‌లో ప్రాసిన కవితలు, ప్రసంగ వ్యాసాలు పుస్తక రూపంలోకి తేవాలని సంకల్పం.

పాల్గొనదలచిన ప్రతినిధులు తమ కవితల వివరాలు చిరునామాతో ఈ క్రింది చిరునామాకు పంపండి. ఆఖరు తేది ఆగస్టు 20, 200.

బొమ్ము, ఉమామహేశ్వర రెడ్డి, కార్యదర్శి, జిల్లా రచయితల సంఘం, డోర్ నెం.6-9-28, మథర్‌థెరిస్సా భవన్, 9/2 అరండల్ పేట, గుంటూరు. ఫోన్: 94402 14705

## 'మనీష అవార్డ్'కు ఆహ్వానం

గత తొమ్మిది సంవత్సరాలుగా కవితల పోటీలు, పుస్తకావిష్కరణలు, సమీక్షా సమావేశాలు, సాహిత్య గోష్ఠులు, కవి సమ్మేళనాలు వంటి పలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహిత్య సేవ చేస్తున్న "మనీష" సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ గత సంవత్సరం నుండీ ఒక ఉత్తమ వచన కవితా సంపుటికి "మనీషా సాహితీ అవార్డ్' అందజేయుచున్నది. ఎంపిక అయిన కవితాసంపుటికి 3,000 రూ॥లు నగదు పురస్కారంతో అవార్డ్ అందచేయబడుతుంది. గత సంవత్సరం నుండి కవితా సంపుటలకు ప్రకటించిన 'మనీషా సాహితీ అవార్డ్' తొలిసారిగా దాచేపల్లికి చెందిన కవి కోసూరి రవికుమార్ ప్రాసిన 'బొడ్డు పేగు"కు లభించింది. ఈ సంవత్సరం అందజేయబోయే 'మనీషా సాహితీ అవార్డ్' కొరకు వచన కవితా సంపుటలను ఆహ్వానిస్తున్నారు. 2008 సం॥ - 2009 సం॥ల మధ్య ప్రచురితమైన సామాజిక అంశాల్ని వస్తువుగా తీసుకున్న వచన కవితా సంపుటులను మాత్రమే 3 ప్రతులను ఆగస్ట్ నెల 31వ తేదీలోగా "చింతా లక్ష్మీ సుజాత, అధ్యక్షులు, మనీష సాహిత్య సంస్థ, ఫ్లాట్ నెం.బి-502, స్వర్ణా ప్యాలెస్ అపార్ట్‌మెంట్, ఇబ్రహీంపట్నం (పోస్టు) & మండలం, కృష్ణాజిల్లా-521 456" చిరునామాకు పంపించవలెను.

నవంబర్ నెలలో విజయవాడలో జరిగే మనీష తొమ్మిదవ వార్షికోత్సవ సభలో విజేతకు అవార్డ్ అందచేయబడుతుంది. ఇతర వివరాలకు సెల్ నెం.98482 97340కు ఫోన్ చేసి సంప్రదించవచ్చును.

ఇటీవల యన్.టి.ఆర్. కళామందిరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) హైదరాబాద్‌లో ఆరాధన నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో యం.వి.ఎస్. రావు రచించిన ఇంగ్లీషు నవల " ది పోర్క్" ఆవిష్కరిస్తున్న సీనియర్ పాత్రికేయులు డా॥ పొత్తూరి వెంకటేశ్వరరావు. చిత్రంలో గుదిబండి వెంకటరెడ్డి, ప్రొ॥. ముదిగొండ శివప్రసాద్, డా॥ ఆర్.వి.ఆర్. చంద్రశేఖర రావు,డా॥ షిండె, లోకం కృష్ణయ్య గలరు.

ఇటీవల వరంగల్ 'నందన గార్డెన్స్'లో సహృదయ సాహిత్య పురస్కారాన్ని అందుకొంటున్న కవి, విమర్శకులు దర్భశయనం శ్రీనివాసాచార్య. సహృదయ కార్యదర్శి శ్రీ గిరిజా మనోహర్ బాబు, ప్రముఖ కవులు శ్రీ రామాచంద్రమౌళి, శ్రీ కోడూరి విజయ కుమార్ చిత్రంలో ఇతరులు. 'నాగటి చాళ్ళు' కవితా సంపుటికి ఈ పురస్కారం లబించింది.



డా. ద్వానా శాస్త్రి రచించిన "తెలుగు సాహిత్య చరిత్ర" అయిదో ముద్రణను ఆవిష్కరిస్తున్న డా. కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్,. చిత్రంలో డా. వోలేటి పార్వతీశం, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య దుర్గాప్రసాద్, ద్వానా శాస్త్రి, ఆచార్య సి మృణాళిని ఉన్నారు.

# తెలుగు సాహిత్య చరిత్ర దశాబ్ది ఉత్సవం

"డా.నా.శాస్త్రి రచించిన "తెలుగు సాహిత్య చరిత్ర" తెలుగు వారందరి కోసం రాసింది. అరటి పండొలిచి నట్టు రాశారు. అయితే కవిత్వానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి కథ, నవన వంటివాటికి అంత ప్రాధాన్యం ఇవ్వలేదు.

ఈసారి ఆల్‌టును పూరిస్తారని ఆశిస్తాను" అని తెలుగు సాహిత్య చరిత్ర 'అయిదో ముద్రణను ఆవిష్కరిస్తూ ఆర్థిక శాఖ కార్యదర్శి డా. కె.వి. రమణాచారి అన్నారు. సమైక్య భారతి ఆధ్వర్యంలో జరిగిన "తెలుగు సాహిత్య చరిత్ర" దశాబ్ది ఉత్సవంలో సభాధ్యక్షులుగా పాల్గొన్న కృష్ణా విశ్వవిద్యాలయం (మచిలీపట్నం) ఉపాధ్యక్షులు ఆచార్య మైనేని కేశవదుర్గా ప్రసాద్. 'మా వంటి వారికి ఈ పుస్తకం గొప్ప సహకారి. ఈ తెలుగు సాహిత్య చరిత్ర మన దగ్గరుంటే ఏ సభలో అయినా మాట్లాడవచ్చు అంటూ రచయితను అభిమానించారు.

ఈ సభలో డా వోలేటి పార్వతీశం, ఆచార్య సి. మృణాళిని పాల్గొన్నారు. తొలుత సమైక్య భారతి, సంస్థ అధ్యక్షులు సత్యనారాయణ స్వాగతం పలికారు.

'విశాలాంధ్ర వారు అనుమతిస్తే దీనిని మళ్ళీ చేర్పులు మార్పులతో రాస్తా ననీ, ఈ పుస్తకం నాకు మంచి పేరు తీసుకు వచ్చిందనీ" ద్వా.నా. శాస్త్రి తమ స్పందనలో తెలియజేశారు. ఆవిష్కరణ అనంతరం డా॥ నాగభైరవ రచించిన "కవన విజయం" సాహితీ రూపకం బాగా ఆకట్టుకుంది.

E ditor: BAISA DEVADAS, Printed, Published and Ow ned by VEENADAS, 1st Floor, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyd-20. Printed at Freedom Publications, SRT-74, Jawa harnagar, Ashok nagar, Hyd-20. Ph.No. 040-2763 2012, 27662477, E-mail : todaybaisa@yahoo.co.in